గ్రామస్థాయి అభివృద్ధికి కలసికట్టుగా పని చేయాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జలుమూరు : గ్రామస్థాయి అభివృద్ధి చెందాలంటే రాజకీయాలకు అతీతంగా గ్రామ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సంయుక్తంగా ఆదర్శంగా పనిచేయవలసిన బాధ్యత ఉందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం సారవకోట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్పంచులు పంచాయతీ కార్యదర్శుల శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామ అభివృద్ధి చెందాలని తాను గతంలో శాసనసభ్యులు ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి మీ అందరికీ తెలుసని కనుక ఈనాడు మనందరం కలిసికట్టుగా అభివృద్ధి ధ్యేయంగా ఆయన కోరారు. ఆయనతోపాటు మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు. మండల అభివృద్ధి అధికారి రాంబాబు. మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ. పలువురు సర్పంచులు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-జలుమూరు : మండల కేంద్రం సారవకోట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆ శాఖ ఏఈ జి.రమేష్ తెలిపారు. ఈసందర్భంగా బురుజువాడ, అర్లీ, కోనవానిపేట, అనుపురం, వాబ, చిన్నగుజ్జివాడ, పెద్దగుజ్జివాడ, కొమసరియా, పల్లి గజ్జి వాన రాయి మూగపురం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఆ ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ మరమ్మత్తులు దృష్ట్యా టెక్కలి ఎడ్యుకేట్ ఇంజనీర్ జి.శంకర్రావు ఆదేశాల మేరకు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

జలుమూరు మండలం చల్లవానిపేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కెవి మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వారణాసి వెంకటేశ్వర్లు తెలిపారు కిల్లివానిపేట పెద్దనామానిపేట చిన్ననామానిపేట గంగాధరపేట సుబ్రమణ్యపురం వెంకటాపురం జోనంకి ఊడికిలపాడు టీ లింగాలపాడు తలితిరియ ఎర్రన్నపేట గ్రామాల్లో నిలుపుదల చేయబడుతుందని తెలిపారు టెక్కలి డి ఈ శంకర్రావు ఆదేశాల మేరకు ఈ మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు వినియోగదారులు సహకరించాలని కోరారు.

రణస్థలం: చెట్ల కొమ్మలు తొలగించుట మరియు విద్యుత్ లైన్స్ నిర్వాహణ దృష్ట్యా, తే 09.08.2024 ది శుక్రవారం నాడు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 5.00 గంటల వరకు పాతర్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11కెవీ కోటపాలెం ఫీడర్ పరిధిలో వున్న కోటపాలెం, జిరుపాలెం పాత సుధరపాలెం, అల్లివలస, కొచ్చర్ల, కొత్త మొఖం,తదితర ప్రాంతాలకు విధ్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, విద్యుత్ వినియోగదారులు గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యన్ బయ్యన్నాయుడు గురువారం ఒక ప్రకటనలో కోరారు.

ఎచ్చెర్ల: నవభారత్ పారిశ్రామిక వాడ, కొత్తపేట పీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కోసం శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ ఎస్. బయ్యన్నాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తమ్మినాయుడు పేట, సనపలవానిపేట, ఇబ్రహీంబాద్, పూడివలస, కొత్తపేట, వెంకన్నగారిపేట. తెప్పరేవు, దోమాం, పెయ్యలవానిపేట, దుప్పలవలస, పరీద్ పేట, నవభారత్ జంక్షన్, పారిశ్రామిక వాడ, వరం కాలనీ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరవరాలో అంతరాయం కలుగుతుందని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇసుక మేటలు తొలగించాలి

జిల్లా మత్స్యకర సంఘం నాయకుడు పోతయ్య

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : ఈ మండలం బావనపాడు ఫిషింగ్ హార్బర్ వద్ద ఇసుక మేటర్ తొలగించాలని జిల్లా మత్యకార సంఘం నాయకుడు, భావనపాడు పంచాయితీ మాజి సర్పంచ్ అల్లుపిల్లి పోతయ్య అధికారులు కోరారు. మూలపేటలో పోర్టు నిర్మాణం జరుగుతున్న తరుణంలో, డ్రెడ్జింగ్ పనులు జరిపి తోలగిస్తున్న ఇసుక భావనపాడు ఫిషింగ్ హార్బర్ సముద్రపు బొడ్డుకు ఇసుకమేట వేస్తుందని, దీని వలన పనులు వేటకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మత్యశాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు దృష్టికి తీసుకు వెళ్ళమని, త్వరలో ఆ పనులు చేయిస్తామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. మూలపేట పోర్టులో జరుగుతున్న డ్రేడ్జింగ్ పనులు వలన సముద్ర తీర ప్రాంతంలో గల కొన్ని గ్రామాలకు ఇసుక మేటలు పడుతున్నాయని ఆయన అన్నారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారులు గమనించి ఇసుక మేటను తొలగించాలని ఆయన కోరారు.

పాఠశాలను అభివృద్ధి చేస్తాం...

విశాలాంధ్ర -టెక్కలి: విద్యాశాఖ ఆదేశాల మేరకు టెక్కలి మేజర్ పంచాయతీ ఆంజనేయపురం ఎంపీపీ పాఠశాలలో గురువారం విద్య కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా టిడిపి జనసేన పార్టీలో బలపరిచిన వ్యక్తులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో చైర్మన్గా ముడిదాన శరబందిరాజు, వైస్ చైర్మన్ గా పెద్దింటి దుర్గాశేఖర్ ను పిల్లలు తల్లిదండ్రులు సమీక్షలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కింజిరాపు అచ్చం నాయుడు ఆశీస్సులతో పాఠశాలను అభివృద్ధి చేసే విధంగా అనుక్షణం కృషి చేస్తామని అన్నారు. నాణ్యమైన విద్య అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముడిదాన ఆనంద్ కుమార్ (వద్దెర), గ్రామ పెద్దలు ఎంసిహెచ్ ఆదినారాయణ, ముడిదాన పొట్టన, అంగన్వాడి టీచర్ మోడీ దాన ఉషారాణి, జనసేన పార్టీ లీగల్ సెల్ నెంబర్ హైకోర్టు న్యాయవాది ముడిదాన రాంప్రసాద్, యోగి, ఆంజనేయపురం గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

సర్పంచులు, కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-మందస: గ్రామ పంచాయితీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.రఘుపతిరావులు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేయాల్సిన అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య పనులపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. మంచినీటి సదుపాయాలు, తడి,పొడి చెత్త వేరు చేయుట, జంగిల్ క్లియరెన్స్ , వీధి దీపాలు, స్మశాన వాటిక అభివృద్ధి,15 వ ఆర్థిక సంఘ నిధులు నిర్వహణ మరియు ఈ-గ్రామ స్వరాజ్ సైట్ తదితర అంశాలపై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమం ను సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు సద్వినియోగపరుచుకొని గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఋషేశ్వరరావు, సీనియర్ పంచాయతీ కార్యదర్శి జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ఆదాయవనరులుగా తీర్చిదిద్దాలి

- తిరుపతికి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తాం
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్
- ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ఆర్టీసీని ఆదాయ వనరులుగా తీర్చిదిద్దాలని తద్వారా సంపద సృష్టించుకునేందుకు అవకాశం కలుగుతుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యాలయాన్ని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఆర్టీసీ కాంప్లెక్సను కమర్షియల్ కాంప్లెక్స్ గా మార్చడం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చునని తెలిపారు. విజయవాడకు బస్సు మాదిరిగానే తిరుపతికి కూడా బస్సు సౌకర్యాన్ని కల్పిస్తే సిక్కోలు వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సూపర్ సిక్స్‌ను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. ఇప్పటికే పింఛన్లను పంపిణీ చేస్తున్నామని, ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళలకు బస్సు ప్రయాణ సౌకర్యాలు కూడా కల్పిస్తామని వివరించారు. దీని కోసం ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కొత్త బస్సును కొనుగోలు చేశామని వివరించారు. త్వరలోనే సిబ్బందిని పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. గత ప్రభుత్వం ఎందుకు కొత్త బస్సులను కొనుగోలు చేయలేదంటే సిబ్బందిని పెంచాలన్న కారణంతోనే బస్సులను కొనుగోలు చేయకుండా ఆర్టీసీని నిర్వీర్యం చేసిందన్నారు. గత ప్రభుత్వ పాలన అంతా బటన్ నొక్కుడు... నిధులు బొక్కుడుగానే సాగిందని విమర్శించారు. ఆర్టీసీ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దశాబ్దాల కాలంగా కాంప్లెక్స్ వర్షంనీరు నిలిచిపోయే దుస్థితి నెలకొందని తెలిపారు. వర్షపునీటిని డ్రైనేజీల ద్వారా నదిలోకి మళ్లించేందుకు ఇప్పటికే కార్పొరేషన్ కమిషనర్‌కు వివరించామని చెప్పారు. త్వరలో కాంప్లెక్స్ సమస్యలు పరిష్కరించి ప్రయాణీకులకు, సిబ్బంది మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివి నర్సయ్య, జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు, రిటైర్డ్ ఎంప్లాయిస్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధే సర్కారు ధ్యేయం : ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర-పొందూరు:రాష్ట్రంలో విద్యాభివృద్ధే ధ్యేయంగా సర్కారు పనిచేస్తుందని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండలం కింతలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతోపాటు నోట్స్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పైవిధంగా అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసే దశగా విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. విద్యాభివృద్ధి ప్రగతి బాటలో ప్రయాణించాలన్న ఆశయంతో కోట్లాది రూపాయలు వెచ్చించి మెరుగైన విద్యను అందించే దశగా పనిచేస్తుందన్నారు. విద్యార్థు లకు ఉపాధి మెరుగుపరిచే దశగా ఆనాడు ఉమ్మడి రాష్ట్రాల్లో స్టాఫ్ వేర్ ఐటి రంగ అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, సీనియర్ టిడిపి లీడర్ కూన సత్యారావు, స్థానిక సర్పంచ్ పైడి రాంప్రసాద్ ఎంపీటీసీ హనుమంతరావు, ఆసిరి నాయుడు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'స్కూల్ మేనేజ్‌మెంట్' కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలో గురువారం నిర్వహించిన స్కూల్ మేనేజ్‌మెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సంధర్భంగా పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఛైర్మన్‌గా వి.కామేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వైస్ ఛైర్మన్‌గా, బి.లక్ష్మి ఎన్నికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పైడి వెంకటరావు తెలిపారు. అలాగే స్థానిక బోర్డు స్కూల్ ఛైర్మన్‌గా లక్కోజు రామకృష్ణ ఎన్నికయ్యారు. మండలంలో సత్యవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఛైర్మన్‌గా, తుంగాన శాంత నాగరాజు, వైస్ ఛైర్మన్‌గా, దువ్వారపు లక్ష్మీ ఎన్నికయ్యారు. అలాగే స్థానిక వంశధార కార్యాలయం సమీపంలో హడ్కో కాలనీ వద్ద వున్న యం.పి.యు.పి స్కూల్ ఛైర్మన్‌గా, నిమ్మాడ మాధవి, వైస్ ఛైర్మన్‌గా, మొహమ్మద్ ముస్తక్విమ్ ఎన్నికయ్యారు. అంతేకాకా పట్టణంలో దేశవానిపేట ఎంపియుపి పాఠశాల ఛైర్మన్‌గా, ఉంగటి జయమ్మ, వైస్ ఛైర్మన్‌గా, చిట్టి బాలకృష్ణ ఎన్నికయ్యారు. పట్టణంలో జగన్నాధపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఛైర్మన్‌గా, కోటిపల్లి వరలక్ష్మి, వైస్ ఛైర్మన్‌గా, రాయల నీలవేణి ఎన్నికయ్యారు. మండలంలో పొతయ్యవలస ఎంపిపి స్కూల్ ఛైర్మన్‌గా, వైసిపి సానుభూతిపరుడు, అరవల సురేష్‌కుమార్, వైస్ ఛైర్మన్‌గా, కుంచి తనూజ ఎన్నికయ్యారు. బొరిగివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఛైర్మన్‌గా, గుండ ప్రసాద్, వైస్ ఛైర్మన్‌గా, ముద్దాడ చిన్నారావు ఎన్నికయ్యారు. మండలంలో మాకివలస గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఛైర్మన్‌గా, బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఛైర్మన్‌గా, నీలాపు ఝాన్సీ ఎన్నికయ్యారు. మండలంలో చోడవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఛైర్మన్‌గా, అడపా సంతోష్‌కుమార్, వైస్ ఛైర్మన్‌గా, బక్క లలిత ఎన్నికయ్యారు. కంబకాయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఛైర్మన్‌గా, పాగోటి సంధ్య, వైస్ ఛైర్మన్‌గా, వెలమల మాధవి ఎన్నికయ్యారు. అలాగే కరగాం యంపియుపి పాఠశాల ఛైర్మన్‌గా, పంగ అశ్విని, వైస్ ఛైర్మన్‌గా బమ్మిడి రాజేశ్వరి ఎన్నికయ్యారు. అంతేకాక కరగాం పంచాయితీ నారాయణవలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఛైర్మన్‌గా, ఖైరి రామచంద్రరావు, వైస్ ఛైర్మన్‌గా చిన్నాల సంతోష్ ఎన్నికయ్యారు. తామరాపల్లి ఎంపియుపి పాఠశాల ఛైర్మన్‌గా, కోల ఉమా, వైస్ ఛైర్మన్‌గా కింజరాపు ప్రసాద్ ఎన్నికయ్యారు.

ఈ రహదారికి మోక్షం ఎప్పుడో...

గుంతలతో అవస్థలు పడుతున్న ప్రయాణికులు...

విశాలాంధ్ర-టెక్కలి : రహదారి మార్గంలో గుంతలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ రహదారిలో వెళ్లాలంటే పరిస్థితి మరి అధ్వానియంగా తయారయ్యిందంటూ స్థానికులు చెబుతున్నారు. వివారాల్లోకి వెళితే టెక్కలి మండల కేంద్రంలో ఉన్న టెక్కలి పంచాయితీలో ఆంజనేయపురం గ్రామాలకి వెళ్లే రహదారిలో పెద్దపెద్ద గుంతలు గా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా రహదారి నిర్మించక తీవ్ర అవస్థలు పడుతూ నరకం చూస్తున్నారు. ఈ గ్రామానికి రహదారి మోక్షం ఎప్పుడోనని తెలియక గ్రామస్తులు బాధని బిగమింగుతున్నారు. ఆ రహదారి మార్గంలోనే అటువైపు గా ఉన్న క్వారీల పెద్ద పెద్ద గ్రానైట్ రాళ్ల లోడ్ల వాహనాలుతో తరలిస్తున్నారని, వాటివలన వాహనదారులు, విద్యార్థులతో ప్రతిరోజు రద్దీగా ఉంటుందన్నారు. దానితో ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు మరియు నడిచి వెళ్లేందుకు వీలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంటున్నారు. ఈ రహదారిలో ద్విచక్ర వాహనదారులకు, పెద్ద వాహనాలు పై రాకపోకలు చేసే వారికి నరకం చూపిస్తున్నాయంటు వాపోతున్నారు. ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాల కారణంగా ఆ గుంతలలో నీరు నిలవ ఉండి అంతా జలమలమయ్యింది. ఆ గుంతలలో వెళ్లే ప్రయాణికులు అష్టకష్టాలు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారట. అలాగే ఉదయం, సాయంత్రం ఆ రోడ్డులో విద్యార్థులు పాఠశాలకి వెళ్లాలంటే ఎక్కడ ఆ గుంతలలో పడిపోతారేమోనని భయంగా ఉంటుందని స్థానికులు అంటున్నారు. ఇక రాత్రి అయితే చెప్పాల్సిన అవసరమే లేదు... రాత్రి భాగంలో ఆ గుంతలు కనపడక విద్యుత్తు లైట్లు లేక అందులో పడి ఎంతోమంది గాయాలు పాలవుతున్నారని అంటున్నారు. రానున్న వర్షాకాలాంన్ని దృష్టి పెట్టుకుని ఈ రహదారి ని సీసీ రహదారిగా, లేదా తార్ రహదారిగా నిర్మించాలని అటువైపుగా ప్రయాణించే ప్రయాణికులు మరియు స్థానిక గ్రామస్తులు ఉన్నత అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు కోరుకుంటున్నారు.

నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : పట్టణంలో రోజురోజుకు పెరిగిపోతున్న వాహనాలు ఏర్పడుతున్న ట్రాఫిక్ ఆటోలు కారణంగా ఇబ్బందులను అధిగమించేందుకు జిల్లా ఎస్పీ కె.మహేశ్వరరెడ్డి ట్రాఫిక్ క్రమబద్దీకరణకు క్రమబద్దీకరణకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా పలు ప్రధాన కూడల్లో నిత్యం ఏర్పడే ట్రాఫిక్ సమస్యలను గుర్తించి ఆదిశగా ప్రత్యామ్నాయ మార్గాలపై ట్రాఫిక్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. సోమవారం నుంచి వాహనదారులు ఆటో డ్రైవర్లు మార్పుచేసిన ఈ జిల్లా ఎస్పీ నిబంధనలను గమనించి సహకరించాలని కె.వి. మహేశ్వరరెడ్డి ఆదేశించారు. ఆమదాలవలస, ఆదివారంపేట మీదుగా పట్టణంలోకి వచ్చే ఆటోలు బలగ రిమ్స్ ఆసుపత్రి జంక్షన్ వద్ద కుడి వైపుకు టర్న్ తీసుకొని రిమ్స్ ఆసుపత్రి శాంతి నగర్ కాలనీ ఆర్ట్స్ కళాశాల మీదుగా అంబేద్కర్ జంక్షన్ వరకు చేరుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఆటోలను ఆర్టీసీ కాంప్లెక్స్ వైపుకు నియంత్రించడం ద్వారా నిత్యం రద్దీగా ఉండే జడ్జీ బంగ్లా ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట ట్రాఫిక్ తగ్గించ గలుగుతామని తద్వారా ప్రమాదాల నియంత్రణ సైతం దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రైవేటు, ట్రావెల్ బస్సులు ఆదివారపు పేట మీదుగా కొత్తరోడ్డు వద్దకు చేరుకొని విశాఖపట్నం వైపు వెళ్లాలని ఎస్పీ ఆదేశించారు. అదే విధంగా కాంప్లెక్స్ వైపుగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను నియంత్రించడం ద్వారా సాయంత్రం రద్దీ సమయంలో ఆర్టీసీ కాంప్లెక్స్ దేఅంబ్లెట్ జంక్షన్ సిందూర ఆసుపత్రి జంక్షన్ వద్ద ట్రాఫిక్ ను తగ్గించగలుగుతామన్నారు. సింహద్వారం కిమ్స్ ఆసుపత్రి మీదుగా పట్టణంలోకి వచ్చే వాహనాలు ఆర్టీసీ కాంప్లెక్స్ వైపు వెళ్లదలచినవారు సిందూర ఆసుపత్రి జంక్షన్ వద్ద ఎడమవైపుకు టర్న్ తీసుకొని సిందూర ఆసుపత్రి, ఏ-1 ఆసుపత్రి జంక్షన్ మీదుగా ఆర్ట్స్ కళాశాల రోడ్డుకు చేరుకోవాలని స్పష్టం చేశారు. మీదుగా సిందూర ఆసుపత్రి జంక్షన్ వైపు ఎట్టి వాహనాలు అనుమతించబడవన్నారు. ఏ-1 ఆసుపత్రి జంక్షన్ మీదుగా కొత్త బ్రిడ్జ్ వైపుకుగల సిందూర ఆసుపత్రి జంక్షన్ నుంచి రోడ్డును ఒన్వే రోడ్డుగా నిర్ధారించడమైనదని ఎస్పీ తెలిపారు. ఈ ట్రాఫిక్ నిబంధనల మళ్లింపు ఈ నెల 12వతేదీ సోమవారం నుంచి పట్టణ కేంద్రంలో అమలులోకి వస్తాయని ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి తెలిపారు. వాహనదారులు, పట్టణ పోలీసు వారికి సహకరించిన పట్టణంలో ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు అంతా సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ ఆంక్షలు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వాహనాలు తిప్పితే వారికి మోటార్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి వివరించారు.

ఆదిత్యలో నూతన పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర-టెక్కలి : మండల పరిధిలో ఉన్న ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాల బీఎస్ అండ్ హెచ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న నడిమింటి శైలజ రచించిన ఇంగ్లీష్ లిటరేచర్ అండ్ క్రియేటివిటీ రైటింగ్ అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆంగ్ల భాషలో వ్యాసాలు, కథలు వ్రాయాలనుకున్న వారికి ఈ పుస్తకం ఎంతో ఉయక్తంగా ఉంటుందని నాగేశ్వరరావు వివరించారు. ఈ పుస్తక ప్రారంభోత్సవంలో డైరెక్టర్ నాగేశ్వరరావు తోపాటు ప్రిన్సిపల్ డాక్టర్ ఏఎస్ శ్రీనివాసరావు,అసోసియేట్ డీన్ డాక్టర్ కె వేణుగోపాల్, హెచ్ఒడి లు డాక్టర్ ఎం రమణయ్య, డాక్టర్ ఎంవి రత్నమని, అసిస్టెంట్ హెచ్ఒడి డాక్టర్ మామిడి పాపినాయుడు, రచయితి నడిమింటి శైలజలు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కమిటీలు పాటుపడాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస : పాఠశాలలు సంస్థాగతంగా అభివృద్ధి చెందడానికి కమిటీలు సహ కరించాలని మాజీ ఎంపీపీ ప్రతి నిధి తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. గురువారం విద్యాశాఖ పరిధిలో 99 ప్రభుత్వ పాఠశాలలకు జరిగిన పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ కార్యవర్గ సభ్యులను ఉద్దే శించి మాట్లాడారు. పాఠశాలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కమిటీలు ప్రభుత్వానికి నివేదికలు అందించి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మండలంలోని 99 పాఠశాల లకు తరగతికి ముగ్గురు డైరెక్టర్ల తోపాటు పాఠశాల మొత్తానికి చైర్మన్ వైస్ చైర్మన్ ఎంపికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎంపీపీ పాఠశాల బొబ్బిలి పేట, ఎస్ కే వలస, వంజంగి, పట్టణంలోని ఎంపీ ఎల్ పిఎస్ అక్కివలస పాఠశాలలో కోరం లేక ఎన్నికలు పోస్ట్ పోన్ చేశారు. మిగిలిన 95 కోట్ల అధ్యక్ష ఉపా ధ్యక్షులను ఎంపిక చేశారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యులు ఎన్నికలు సజావుగా నిర్వ హించారు. మండల విద్యాశాఖ అధికారులు ఎన్నికలను పర్య వేక్షించారు. మండలం పట్టణం ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికల ప్రశాంతంగా జరగడంతో పాటు ఏకగ్రీవంగా జరిగాయి.

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ కోసం దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మార్చి 202425లో జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్. తిరుమల చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిక్ష రాయడానికి రాష్ట్రములోని ప్రభుత్వ, జిల్లాపరిషత్, మునిసిపల్, ఎయిడెడ్ పాఠశాలలు, 8వ తరగతి నడుపబడుతున్న మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలు, వసతి సౌకర్యంలేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్ధిని విద్యార్థులు సంవత్సర ఆదాయము 3,50,000/-ల లోపు ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని తెలిపారు. ఓసి , బీసీ విద్యార్థులకు రూ. 100 పరిక్ష రుసుము కాగా, యస్.సి., యస్.టి విద్యార్థిని విద్యార్థులకు రూ.50లు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. అప్లికేషను ఆన్లైన్ లో ధరఖాస్తు చేయుటకు సెప్టెంబర్ 06వ చివరి తేదీ అని తెలిపారు. అప్లికేషను ఆన్లైన్ లో పరీక్ష రుసుము చెల్లించడానికి సెప్టెంబర్ 10వ తేదీ చివరి తేదీ అన్నారు. కావున పైన తెలిపిన అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రుసుమును ఎస్బిఐ కలెక్ట్ ద్వారా మాత్రమే చెల్లించాలని పేర్కొన్నారు. పూర్తి వివరముల కొరకు జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయము, శ్రీకాకుళం వారిని సంప్రదించాలని కోరారు. పూర్తి వివరముల ప్రభుత్వ పరిక్షల సంచాలకుల విజయవాడ, వారి కార్యాలయపు (డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్) నందు చూసుకోవాలని తెలియ జేశారు. ఇతర వివరాలకు 9505678655 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

గ్రామ పంచయతీలు అభివృద్ధికి కృషి చేయాలి

ఇచ్చాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి : సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి గ్రామ పంచయతీలు అభివృద్ధి పథంలో తెచ్చేలా కృషి చేయాలని ఇచ్చాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు గురువారం కవిటి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్న సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని జ్వరాల తీవ్రత అధికంగా ఉండడంతో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. అలాగే చెత్తతో సంపద తయారీ కేంద్రాలు ద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈఓపిఆర్డి శివాజీ పాణిగ్రాహి, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి : ఎమ్మెల్యే కూన

విశాలాంధ్ర-ఆమదాలవలస: విద్య వ్యవస్థను బలోపేతం చేసేం దుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అ న్నారు. ఆమదాలవలస పట్టణం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పట్ట ణానికి చెందిన బుడుమూరు శ్రీని వాసరావు వితరణగా అందజేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇన్ఫ్రా స్ట్రక్చ ర్ను బలోపేతం చేసేందుకు ప్రయ త్నాలు చేస్తున్నట్లు చెప్పారు. త్వ రలోనే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళా శాల, ఐటీఐ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నా రు. చదువు ఉంటే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించు కోవచ్చునని విద్యార్థులకు సూచించారు. ప్రభు త్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం చేస్తానని వెల్లడించారు. కళాశాలలో సైన్స్ గ్రూపులో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తొగరాంలో ఏర్పాటుచేసిన వ్యవసా య పాలిటెక్నిక్ కళాశాలను కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేస్తా మని అందుకుగాను పది ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించినట్లు వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖ రాలు అధిరోహించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ స్వామి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మాజీ ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని చంద్ర శేఖర్, కూన భానుజీ రావు,బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణి తి విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరోసారి బైపల్లి భారీ విరాళం

విశాలాంధ్ర-టెక్కలి : మరోసారి బైపల్లి భారీ విరాళం ను గురువారం అందించారు. వివరాలకు వెళితే భారతదేశంలో అభివృద్ధికి అందానికీ చిరునామాగా ఉన్న కేరళ ప్రస్తుతం ప్రకృతి విలయతాండవానికి అతలా కుతలంగా మారి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసి బతుకులను ఛిద్రం చేసింది. ఈ విపత్కర పరిస్థితుల్లో తన వంతు సహాయంగా టెక్కలి జై భారత్ నేషనల్ పార్టీ ఇన్చార్జి బైపల్లి పరమేశ్వరరావు 'లక్ష" రూపయలు కేరళ ముఖ్యమంత్రి నిధికి సంపర్పించారు. కాగా ఇది వరకే ఇతను రాజకీయాల్లోకి రాకమునుపే మాటల్లో చెప్పలేని ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో సహాయకారి. కేరళలోని వయనాడ్లో ప్రకృతి విపత్తు కారణంగా వందల సంఖ్యలో ప్రజలు మృత్యువాతపడ్డారు. అర్ధరాత్రి వరదల కారణంగా కొండచరియలు విరిగిపడిన ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి మనందరికీ తెలిసిందే. అయితే, ఆకస్మిక ప్రమాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమయంలో మనిషికి సాటి మనిషి తోడు ఉందామని కేరళ ప్రభుత్వానికి విరాళాల రూపంలో ఆర్థికంగా అండగా మనకి వీలయినంత వరకు సహయపడదాం అని నేరుగా కేరళ ముఖ్యమంత్రి విపత్తు రిలీఫ్ ఫండ్ బ్యాంక్ ఖాతాకు మన వంతు విరాళాలు అందచేద్దాం అని టెక్కలి జై భారత్ నేషనల్ పార్టీ ఇన్చార్జి బైపల్లి పరమేశ్వరరావు తెలిపారు. అయితే ఇది వరకే ఇతను రాజకీయాల్లోకి రాకముందు కరోనా హుదుడ్ తుఫాన్ కర్నూల్ వరదలు కోవిడ్ వంటి విపత్కర సమయాల్లో కష్టాల్లో ఉన్న వాళ్ళకి భోజన సదుపాయాలు మరియు ఆయా ప్రభుత్వాల ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి నిధులకు బారీ విరాళాలు, ఇండియన్ ఆర్మీ విధుల్లో చనిపోయిన కుటుంబాలకు తన వంతు సహాయాలు ఇంకెన్నో మాటల్లో చెప్పలేని సామాజిక కార్యక్రమాలు ఎన్నెన్నో, ఆయా సమయాల్లో సామాజిక మాధ్యమాల్లో చేశారని పత్రికల్లో వచ్చాయి.

పురపరిపాలనశాఖ
పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం
షార్ట్ టెండర్ నోటీసు

రేఖా.నెం.38/2023/E1/BOQ No's 976-984 తే:09-08-2024ది

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో BPS & LRS నిధులతో వివిధ వార్డులలో డీసిల్టింగ్ పనులు చేయుటకు ఇ-ప్రోక్యూర్మెంటు ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

పనుల సంఖ్య : 9 అంచనా విలువ రూ.42.94 లక్షలు

Bid Document Down load Start Date & Time	09.08.2024	11.00 AM
Bid Document Down load End Date & Time	12.08.2024	03.00 PM
Bid submission Closing Date & Time	12.08.2024	03.30 PM
Bid Document Open Date & Time	12.08.2024	04.30 AM

మిగతా వివరములకు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును మరియు అంతర్జాలములో http://tender.ap eprocurement.gov.in నందు చూడగలరు.

సం.//- నాగేంద్రకుమార్. టి,
కమిషనరు, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం

సేవ 'రత్నకు' ఎమ్మెల్యే సన్మానం

విశాలాంధ్ర-ఆమదాలవలస : గడచిన 25 ఏళ్లగా ఆమదాలవల స రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజాసేవ చేసినందుకు రోటరీ మాజీ అసి స్టెంట్ గవర్నర్ సేవా రత్న అవార్డు గ్రహీత జలుమూరు వెంకటేశ్వర రావు తో పాటు సేవ రత్న అవా ర్డు పొందిన రొటీరియన్స్ వీటి చౌదరి, పాత్రుని పాపారాలను స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ సన్మానించారు. గురువారం పట్ట ణంలో జరిగిన కార్యక్రమంలో ఎ మ్మెల్యే రవికుమార్ రోటరీ సభ్యులు చేసిన సేవలకు గాను సన్మాన నిర్వహించారు. మున్ముందు మరి న్ని సమాజ సేవ చేయాలని ఎమ్మె ల్యే రవికుమార్ పిలుపు నిచ్చారు.

ప్రశాంతగా ముగిసిన విద్యాకమిటీ ఎన్నికలు

6 చోట్ల ఫొరం లేనుందని ఆగిన ఎన్నికలు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలోని ప్రభుత్వ పాటశాలలలో ప్రశాంతంగా విద్యాకమిటీ ఎన్నికలు నిర్వహించారు 53 పాటశాలలకు గాను 47 చోట్ల ఎన్నికలు నిర్వహించగా 39 పాటశాలలలో ఏకాగ్రవింగా విద్యాకమిటీ ఛైర్మెన్ అభ్యర్థులను ఎన్నికోవటం జరిగింది, 8 చోట్ల పాటశాలలలో ప్రశాంత వాతావరణంలో పోటీ నిర్వహించటం జరిగింది, మిగిలిన 6 చోట్ల పాఠశాలలలో ఫోరం లేనందున ఎన్నికలు నిలుపుదల/వాయిదా వేయటం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయం నుండి తెలియపరిచారు. విద్యాకమిటీ ఎన్నికలకు సహకరించిన విద్యార్థుల తల్లి తండ్రులకు ఉపాధ్యాయుల తరుపున మండల విద్యాశాఖ అధికారి దూసి . బాలరాజు ధన్యవాదాలు తెలియచేసారు. ఈరోజు ఎన్నికలు జరిగిన పాఠశాలలో మొదటి విద్యాకమిటీ మీటింగ్ నిర్వహించటం జరిగింది. ఉపాధ్యాయులు విద్యాచట్టాల పైన, నూతన విద్యా విధానం పైన విద్యార్థుల తల్లితండ్రులకు అవగాహనా కల్పించారు.

గిరిజనుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

పలాస ఆర్డీవోకు ఆదివాసి వికాస పరిషత్ వినతి

విశాలాంధ్ర-మందస: మండలం సవర రాజపురం గ్రామంలో ఇటీవల రేషన్ పంపిణీ కార్యక్రమంలో విద్యుత్ షాక్ కు గురై మృతిచెందిన నిరుపేద గిరిజనుడు సవర.కామేష్ కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని ఆదివాసి వికాస పరిషత్ అధ్యక్షులు సవర జగన్, జిల్లా జేఏసీ అధ్యక్షులు సవర రాంబాబులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పలాస ఆర్డీవో భరత్ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందస మండలం బుడంబో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సమయానికి అందుబాటులో లేకపోవడం,సిబ్బంది పట్టించుకోకపోవడం బాధాకరమని అవేదన వ్యక్తపరిచారు.బుడంబో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది గిరిజనులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మందస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చాలని డిమాండ్ చేశారు.

గ్రామాల్లో పొగమందు స్ప్రే చేయించాలి

విశాలాంధ్ర-కవిటి: గ్రామాల్లో అధిక జ్వరాల తీవ్రత అధికంగా ఉండడంతో దోమలను నివారించేందుకు పొగ మందు స్ప్రే చేయించాలని జనసేన పార్టీ శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి లొల్ల రాజేష్ కవిటి మేజర్ పంచాయతీ ఈవో వీరభద్ర స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో వినతి పత్రాన్ని అందజేశారు. సత్వరమే అన్ని గ్రామాల్లో పొగమందు స్ప్రే చేయించాలని కోరారు.

ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎమ్‌సి ఎన్నికలు

విశాలాంధ్ర-కవిటి : మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం జరిగిన ఎస్ ఎమ్ సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎం ఈఓ ధనుంజయం మజ్జి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 102 ప్రభుత్వ పాఠశాలలకు గాను 89 పాఠశాలల్లో ఏకగ్రీవం, 12 పాఠశాలలో ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నిక వాయిదా పడినట్లు తెలిపారు.

ఖేల్ కూద్ పోటీలో సత్తాచాటిన బి. వి. కె విద్యార్థులు

విశాలాంధ్ర-కవిటి : ఇటీవల విశాఖపట్నంలో భారతీయ విద్యా కేంద్రం వారు సమితి స్థాయిలో నిర్వహించిన ఖేల్ కూద్ పోటీలో కవిటి బి. వి. కె కు చెందిన విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్ తెలిపారు. బాల వర్గ బాలురు విభాగంలో లండ యోగేష్ లాంగ్ జంప్ లో ప్రథమ స్థానం పొంది ప్రాంత స్థాయి ఖేల్ కూద్ కు ఎంపిక అయ్యారు.బాల వర్గ బాలికల విభాగం లో పోలేటి శ్రీ దీక్షిత లాంగ్ జంప్, హై జంప్,రన్నింగ్ లో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.సత్తా చాటిన విద్యార్థులకు పాఠశాల కరెస్పాండంట్ బల్లెడ కృష్ణారావు,శిలగాం పాఠశాల కరెస్పాండంట్ దాసప్ప,జగతి పాఠశాల కరెస్పాండంట్ పొందల జానకి రామయ్య పాఠశాల ప్రభంధకారిని సభ్యులు,పాఠశాల అధ్యాపక సిబ్బంది క్రీడాకారులకు అభినందించారు.

తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-టెక్కలి: ఈ మధ్యకాలంలో శ్రీకాకుళం జిల్లా తాసిల్దారుల బదిలీలు జరిగిన విషయం అందరికీ తెలిసినదే. అందులో భాగంగా టెక్కలి మండల నూతన తాసిల్దారు గా దిలీప్ చక్రవర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాడి శేషగిరిరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోళ్ల లవకుమార్ గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం పుష్పగుచ్ఛాన్ని అందజేసి, మండలంలో ఉన్న వివిధ సమస్యల గురించి వివరించారు. దానికి తాసిల్దార్ సానుకూలంగా స్పందించి పరిశీలన చేస్తానని తెలిపారు.

స్కూల్ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-రణస్థలం: మండలంలో గురువారం జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలలో రణస్థలం మండలం జేఆర్ పురం పంచాయతీలో హై స్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ గా శీల సూరిబాబు కూటమి తరుపున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రణస్థలం టిడిపి నాయకులు ఎక్స్ ఎంపీపీ డీజీఎం ఆనంద్ రావు డీజీఎం శ్రీను, రమణ, శ్రీను జనసేన నాయకులు దాన్నన చిరంజీవి బీజేపీ నాయకులు దన్నాన లక్షణరావు, దాన్నాన మహేష్నా కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు ఉపాధ్యాయుల శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆదివాసి గ్రామాలన్నీ 5వ షెడ్యూల్లో చేర్చాలి

ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి. భీమరావు

విశాలాంధ్ర-పలాస : ఆదివాసి గ్రామాలన్ని 5వ షెడ్యూల్లో చేర్చాలని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు మామిడి. భీమారావు డిమాండ్ చేశారు. గురువారం పలాస మండలం తర్లకోట పంచాయతీలో కొటారింగి, గట్టూరు గ్రామాల్లో ఘనంగా ఆదివాసి దినోత్సవ%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం వారి సమస్యల పైన పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కొఠారింగి నుండి గోప్పిలి పలాస మెయిన్ రోడ్డు వరకు ఉన్న రహదారిని తక్షణమే మరమ్మతులు చేయాలని ఆయన అన్నారు. ఆదివాసి గ్రామాలు అయిదవ షెడ్యూల్లో లేనందున 1/70 చట్టం వర్తించనందున ఆదివాసీల భూములు పరాయికరణకు గురవుతున్నాయని, ఆదివాసీలు ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కోల్పోతున్నారని భీమారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి ప్రాంతంలో మౌలిక సౌకర్యాలు కల్పించడంలో పాలకవర్గాల విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ స్ఫూర్తితో ఆదివాసి విద్యార్థులు,యువకులు, మహిళలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలే సరైన మార్గమని అన్నారు. ఆదివాసులు ఐక్యంగా తమ సమస్యలు పరిష్కారానికి సంఘటితమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. మహోత్తర శ్రీకాకుళం సాయుధ గిరిజన రైతాంగ పోరాటం తర్వాత 1/70 చట్టం ఐటిడిఏ, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన కార్పొరేషన్ లో వచ్చాయని అయినప్పటికీ ఆదివాసీలకు అరకొర ఉపయోగం తప్ప అసలు లక్ష్యాలు చేరలేదని ఆయన ఆవేదన చెందారు. ఆయనతో పాటుగా సవర.తేజ,గోపాల్, సాంభ,నీలమ్మ,సుశీల,జయ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-కవిటి: మండలంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు సహేలాల పుట్టుగ జిల్లా పరిషత్ ఒరియా ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న లిమ్మాయి అధ్యక్షతన ప్రశాంతంగా చేపట్టారు. ఈ ఎన్నికలో జగన్నాథ ప్రధాన్ చైర్మెన్ గా వైస్ చైర్మెన్ గా ఇరా జానకీ ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు.ఎన్నికల అనంతరం సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి మొదటి సమావేశం నిర్వహించి పాఠశాల ఉన్నతికి,గుణాత్మక విద్యా అందించుటకు,పిల్లల శత శాతం హాజరు అయ్యేటట్లు,ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా అమలు పరుచుటకు,బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేటట్లు చేసి డ్రాపౌట్లు లేకుండా చేస్తామని తీర్మానం చెసారు.ఈ కార్యక్రమంలో పంచాయితి సర్పంచి లక్ష్మీ ప్రధాన్,పంచాయతీ సోషల్ వెల్ ఫేర్ అఫిసర్ కర్ణరావు,ఎ.ఎన్.ఎమ్.ఏ. సత్యవతి,సర్పంచ్ ప్రతినిధి రవి ప్రధాన్, ఉపాధ్యాయులు ప్రమోద్ కుమార్ పాడీ, బృందావన్ దోళాయి,రుక్కు ప్రధాన్,శ్రీనివాస్ బెహరా, జి.హేమలత, త్రిలోచన పొల్లాయి తదితరులు పాల్గోన్నారు.

కవిటిలో... మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బెందాళం మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలలో చైర్మన్ గా తెప్పల మోహనరావు,వైస్ చైర్మన్‌గా గేదెల దమయంతి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కుసుంపురంలో... మండలంలోని కుసుంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సురేష్ ఆధ్వర్యంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ గా బొడ్డు భారతి,వైస్ చైర్మన్ గా బి.డిల్లేశ్వరి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాణిక్యపురంలో... మండలంలోని మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు.స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా బెదవర సాహు,వైస్ చైర్మన్ గా ఆర్ రాజేశ్వరిని ఎన్నుకున్నారు.వీరికి స్థానిక సర్పంచ్ లలితా దేవరాజ్ సాహు,ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ సాహు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెద్ద బల్లిపుట్టుగలో... కవిటి మండలంలోని పెద్ద బల్లిపుట్టుగ గ్రామం యం పీ యు పి స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మన్ గా బచ్చల బృందావతి, వైస్ చైర్మన్ గా పంచవన్ దళాయి ని ఎన్నుకున్నారు.వీరికి స్థానిక తెలుగుదేశం నాయకులు వారికి బల్లిపుట్టుగ తెలుగుదేశంపార్టీ నాయకులు బార్ల చిన్నబాబు, పాండు దళాయి,అశోక్ బిసాయి,గోపీ బిసాయి, శ్రీకాంత్ దలై,నళ్ళన చిరంజీవులు అభినందనలు తెలియజేశారు.

అచ్చుతాపురం పిహెచ్‌లో సామూహిక శ్రీమంతాలు...

విశాలాంధ్ర-జలుమూరు: జలుమూరు మండలం అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పలువురు గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమాలు నిర్వహించారు. అంగనవాడి అధికారులు అసిస్టెంట్ తాడేల శ్రీకాంత్, అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ వాన సురేష్ కుమార్, అచ్చుతాపురం వైద్య అధికారులు సిబ్బంది పలువురు అంగన్వాడి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డిఎంహెచ్వో తాడేల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీకి చక్కనైన పౌష్టికాహారం అందించాలని ఇందులో ఎటువంటి రాజీ పడకూడదని అంగనవాడి కార్యకర్తలకు సూచించారు. ఆయనతోపాటు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

లోలుగు మినహా ఎస్ఎంసి ఎన్నికల్లో అన్నింటా టిడిపి హవా

విశాలాంధ్ర-పొందూరు: మండలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎస్ఎంసి ఎన్నికలకు పొందూరు మండలంలో లోలుగు పాఠశాల మినహా అన్నింట టిడిపి హవా కొనసాగింది. యాజమాన్య కమిటీ రాపాకలో మినహా అన్ని పాఠశాలల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాపాకలో టిడిపి పై జనసేన పోటీకి నిలిచింది ఎట్టకేలకు ఎన్నికలు నిర్వహించగా టిడిపి బలపరిచిన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ బందోబస్తుతో ఎన్నికలు నిర్వహించారు. విద్యా కమిటీ ఎన్నికల్లో సహితం భారీ ఎత్తున రాజకీయ అరగ్రాండం చేసింది. టిడిపి ఈ ఎన్నికలను ఓ సవాల్గా తీసుకుని అన్నిచోట్ల తమ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించుకోవడంలోవిజయం సాధించింది.

ప్రశాంతంగా పాఠశాల మేనేజ్ మెంటు కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలంలోని పాఠశాల మేనేజ్మెంటు కమిటీల ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది. చిలకపాలెం, ఇబ్రహీంబాద్ గ్రామాల్లో కోరం లేని కారణంగా ఎన్నిక వాయిదా పడింది. మండలంలో 81 ప్రాథమిక పాఠశాలలు, 5 ప్రాథమికోన్నత పాఠశాలలు, 15 ఉన్నత పాఠశాలలు, కుప్పిలిలో ఆదర్శ పాఠశాలలు, ఎస్ఎంపురం ఏపీ గురుకుల పాఠశాల, ఎచ్చెర్ల, దుప్పలవలసలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలు ఉన్నాయి. ప్రతి పాఠశాల నుంచి నిబంధనల మేరకు ముగ్గురు సభ్యులు, అలాగే చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకున్నారు. ఎంఈవోలు కారు పున్నయ్య, జి. రాజకిశోర్ పర్యవేక్షణలో ఈ ఎ న్నికలు జరిగాయి. ఎస్ఎంపురం గురుకుల పాఠశాల కమిటీ చైర్మన్గా మాజీ ఎంపీటీసీ సభ్యుడు గొంటి నర్సింగరావు, ప్రాథవమిక పాఠశాల చైర్మన్గా కింతలి చలపతిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయ ణమూర్తి, జడ్పీ మాజీ చైర్పర్సన్ చౌదరి ధనలక్ష్మిలు అభినందించారు. ముద్దాడపేట ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్ గా బోర సన్యాసిరావు, వైస్ చైర్మన్ గా కొన్ని లక్ష్మి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని ఎంపీటీసీ బోర గోవింద్, డి సి ఎం ఎస్. మాజీ ఉపాధ్యక్షుడు బోర సాయిరాం, మాజీ సర్పంచ్ బోర శ్రీనివాసరావు, సత్యనారాయణ, హెచ్ ఎం ఆర్ సుగంధవల్లి ఉపాద్యాయులు పి కుసుమ, ఎస్ పి. వి రమణ తదితరులు అభినందించారు.

గరుడఖండీ పాఠశాల చైర్మన్‌గా సామంతు మీనా

విశాలాంధ్ర-పలాస: తీవ్ర ఉత్కంఠంలో గురువారం మండలం గరుడఖండి స్కూల్ కమిటీ చైర్మన్ గా సామంతు మీనా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అందుకు దళిత నాయకుడు నాని చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో గౌతు శిరీష గెలుపుకు అహర్నిశలు కష్టపడి ఆమె గెలుపుకు కృషి చేసిన నాని కుటుంబానికి నేడు విద్యకమిటి చైర్మన్ పదవికి కట్టపెట్టడం జరిగింది.అయితే కొంతమంది అనుకోని రీతిలో నాని కుటుంబంలో మరొకరికి పోటీలో పెట్టి చివరకు బంగపాటుకి గురైంది. ఇందులో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కూటమి నేతలు పూర్తిగా సఫలం అయ్యారు. ముఖ్యంగా పలాస కాశీబుగ్గ మొదటి పురపాలక సంఘం అధ్యక్షుడు వజ్జా బాబురావు ముఖ్య భూమిక పోషించి కూటమి అభ్యర్థిని గెలిపించుకున్నారు.అందుకు స్థానిక నాయకులు పూర్తి సహకారం అందించారు.

ప్రశాంతంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-కొత్తూరు : ప్రభుత్వ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలు కొత్తూరు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 89 స్కూల్స్‌లో 51 స్కూల్స్‌లో ఎన్నికలు ఏకగ్రీవంగా జరగగా 36 స్కూల్స్‌లో ఎన్నికలు నిర్వహించారు రెండు స్కూల్స్‌లో తగినంత కోరం లేక ఎన్నికలను అధికారులు వాయిదా. వేశారు పేరుకే ఇవి స్వతంత్ర ఎన్నికలు అయినా చాలా చోట్లా రాజకీయ కోణంలోనే ఎన్నికలు జరిగాయి అధికార టీడీపీ నాయకులు గట్టిగా కృషి చేశారు దాదాపు 80 శాతం స్కూల్స్‌లో టీడీపీ బలపరిచినవారే ఏస్.ఏం.సి కమిటీల చైర్మెన్, వైస్ చైర్మెన్ లుగా ఎన్నికైనారు.

66 పాఠశాలలు ఏకగ్రీవం... 13చోట్ల ఎన్నికలు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలంలో పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని మొత్తం 79 పాఠశాలలకు గాను 66 పాఠశాలల్లో ఎన్నికలు ఏకగ్రీవంగా జరగ్గా 13 పాఠశాలల్లో మాత్రం ఓటింగ్ ప్రక్రియ ద్వారా కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు వివిధ పాఠశాలల్లో ఎంఈఓలు జోరాడు, కృష్ణంరాజు, జిల్లా సమగ్ర శిక్ష ఎఎస్ఓ నళినికాంత్‌తో కలిసి పాఠశాలల్లో ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు.

బీన ఈశ్వర్‌కు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలోని ఏపీ మోడల్ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలో చైర్మన్‌గా విజయం సాధించిన బీన ఈశ్వరరావుకు అభినందనలు వెల్లువెత్తాయి. తెలుగుదేశం పార్టీ నాయకునిగా అనేక ఏళ్లుగా పని చేస్తున్న ఈశ్వరరావు అందరికీ ఆప్తుడుగా అభిమాన ధనుడుగా కొనసాగుతున్న విషయం తెల్సిందే. సాధారణంగా పదవులకు దూరంగా ఉండే ఆయనను ఏపీ మోడల్ స్కూల్ కమిటీకి పోటీ చేయాలని ఒత్తిడి చేయడంతో ఆయన ఎన్నికల బరిలో నిలిచారు. సోంపేట నుంచి అనేక మంది మిత్రులు, శ్రేయోభిలాషులు సామాజిక మాధ్యమాల్లో అభినందనలు తెలిపారు.

జనసేన నేతల దాతృత్వం

- నిత్యవసర సరుకులు, నగదు పంపిణీ.

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని దూగానపుట్టుగ గ్రామంకు చెందిన ఇంటి వెనుక సాత్విక్ కు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోడ మీద పడి రెండు కాళు విరిగిపోయాయి.ఈ ఘటన సాత్విక్ స్కూల్ కి వెళు తుండగా జరిగిందని స్థానికులు తెలిపారు.ఈ మేరకు దూగానపుట్టుగ పంచాయతీ జన సైనికులు,జనసేన పార్టీ ఇంచార్జ్ దాసరి రాజు సహకారంతో 8వేలు రూపాయలు,అలాగే జనసేన నాయకులు ఎస్ వి వి ప్రసాదరావు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బైపెల్లి ఈశ్వరరావు,జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూగాన దివాకర్,జనసేన వీర మహిళ లమ్మత శైలజ,జనసేన నాయకులు సిసింద్రీ,శివ, దుర్గాప్రసాద్, మనోజ్, రాజు, హేమాచలపతి, రాకేష్, అంగ సురేష్,దేవా, కాళీ, భాస్కర్, జన సైనికులు పాల్గొన్నారు.